విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, జూన్ 2024

ఎన్నికల పక్రియకుసహకరించిన ప్రతిఒక్కరికీ అభినందనలు-జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు

3విశాలాంధ్ర-నంద్యాల: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని అత్యంత నైపుణ్య పద్ధతిలో శాంతియుతంగా, విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో సార్వత్రిక ఎన్నికలు - 2024 విజయవంత ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లాధికారులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత సిబ్బందితో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని తప్పొప్పులు మొదులుకొని కౌంటింగ్ ముగిసేంతవరకు సంబంధిత అధికారులందరి సమిష్టి కృషితోనే ఎన్నికల ప్రక్రియ విజయవంతమైందన్నారు. జిల్లాకు రాగానే శివరాత్రి, ఉగాది ఉత్సవాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి బనగానపల్లె పర్యటన వెన్వెంటనే ఎన్నికల నగారా మొదలైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఎన్నికల విధులను అధికారులకు అప్పగించామన్నారు. అప్పగించిన పనులను అలసిపోకుండా ఎవరి కేడర్లో వారు సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా ముగించారన్నారు. ముఖ్యంగా వెన్నెముక లాంటి కలెక్టరేట్ సిబ్బంది, ఎన్నికల విభాగపు సిబ్బంది పూర్వపు అనుభవం లేకపోయినప్పటికీ రాత్రింబవళ్లు విసుగు, విరామం చెందకుండా ఎన్నికల విధులు నిర్వహించారన్నారు. అదే రీతిలో రిటర్నింగ్ అధికారులు, అన్ని టీంల నోడల్ అధికారులు, లైజన్ అధికారులు, మండల తాసిల్దార్లు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సాంకేతిక సిబ్బంది, ఇతర శాఖల ఉద్యోగులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ ఎన్నికల విధుల్లో పాల్గొని తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఎన్నికలు విధులు అప్పగించేందుకు సిబ్బందిని సమకూర్చడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అధిగమించి విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం నుండి వచ్చిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు సైతం నూతన జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ ముగిసిందని ఆశ్చర్యచకితులయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ యంత్రాంగం అవిరళ కృషి చేసిందని ఈ సందర్భంగా పోలీసు అధికారులకు, జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ కృతజ్ఞతాభివందలను తెలిపారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ మొదటిసారి అయినప్పటికీ అందరి సహకారం, సమిష్టి కృషితో విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఏ పని చేయాలనుకున్నామో ఆ పని పట్ల భౌతికంగా, మానసికంగా సిద్ధమైతే సాధ్యమవుతుందని హితవు పలికారు. అడ్మినిస్ట్రేషన్ లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ గత ఫిబ్రవరి మాసం నుండి అధికారులందరూ కొత్త ఎనర్జీతో ఎన్నికల ఒరవడిని సాహసోపేతంగా నిర్వహించారన్నారు. సాధారణ ఎన్నికలు 2024 అనేవి అందరికీ విత్తు లాంటిదని భవిష్యత్తులో జరిగే ఎన్నికలకు ఎక్స్పీరియన్స్ గా ఉపయోగపడుతుందన్నారు. సూక్ష్మ లోపాలు మినహా అధికారులందరూ సరైన టైంలో బాధ్యత తీసుకొని సమిష్టి కృషితో సమర్థవంతంగా ఎన్నికల విధులను నిర్వహించారని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులుకు జిల్లా అధికారుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

కార్యాలయాలకు విద్యుత్తు వెలుగులు

విశాలాంధ్ర-రుద్రవరం : రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త సాంప్రదాయాలకు తెరలేపింది. నేడు అమరావతిలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలోనిమండల పరిషత్ కార్యాలయం, తహాశీల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, ఐకెపి కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయాలను విద్యుత్తు దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు.

దిగువ అహెూబిలంలో 21 రోజుల పాటు దర్శనం నిలిపివేత



విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన దిగువ అహెూబిలంలో 21 రోజులపాటు శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్ల దర్శనం నిలిపివేసి ఆలయాలను జీర్ణోదారణ చేసి కుంభాభిషేకం నిర్వహించేందుకు అహెూబిల పీఠాధిపతి శ్రీ రంగనాథ మహదేశికన్ స్వామి నిర్ణయించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 14, 15, 16వ తేదీలలో ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను బాలలయం చేసి జూలై 7వ తేదీన మహా కుంభాభిషేకం అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామన్నారు. అహెూబిల క్షేత్రానికి వచ్చే భక్తులు నవనారసింహులను దర్శించుకుని చివరగా బాలలయం చేసి అద్దాల మండపంలో కొలువుంచిన ఉత్సవ మూర్తులు ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను దర్శించుకోవాలని ఆయన కోరారు. భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

పాఠ్యపుస్తకాలు మంజూరు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి మూడో విడత 3,694 పాఠ్యపుస్తకాలు మంజూరైనట్లు ఎంఈఓ వీర ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2077 మంది 1 నుండి 10వ తరగతి విద్యార్థులకు 22 వేల పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు 16,113 పాఠ్య పుస్తకాలు మండల స్టాక్ పాయింట్ కు చేరాయన్నారు. వీటిని పాఠశాలలు పున ప్రారంభం రోజున ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులచే విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు.

మండలంలో మోస్తారు వర్షం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో మండల కేంద్రంలో పలు వీధులు జలమయమయ్యాయి. కొలిమిగుండ్ల, కల్వటాల, ఇటిక్యాల, బెలుం, మీర్జాపురం, నాయనపల్లి తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే సంత సాయంత్రం కురిసిన వర్షంతో పలువురు ఇబ్బందులు పడ్డారు.

రైతులంతా సభ్యత్వం రెన్యూవల్ చేసుకోండి

విశాలాంధ్ర-వెలుగోడు: వెలుగోడు సహకార సంఘం నందు సభ్యత్వం మరియు రుణం కలిగిన ప్రతిరైతు తమ సభ్యత్వాన్ని రెన్యూవల్ చేసుకోవాలని సీఈవో జంబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి రైతు తమ పాస్‌బుక్, ఆధార్, పాన్‌కార్డు జిరాక్స్‌లను రెండు ఫోటోలు తీసుకొని వచ్చి వెలుగోడు కార్యాలయంలో అందించవలసిందిగా కోరారు. కేంద్ర ప్రభుత్వం సొసైటీలను కంప్యూటికరణ చేయడం జరుగుతుంది. ఆన్లైన్లో సొసైటీ రైతులకు సంబంధించిన ప్రోగ్రాములను అప్లోడ్ చేయడం జరుగుతున్నది. అందరూ తమయొక్క జిరాక్స్ కాపీలు మరియు ఫోటోలు తీసుకొచ్చి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. లేకపోతే వారి యొక్క ఓటు హక్కును కోల్పోతారని, అందరూ సొసైటీ ఆఫీసు నందు సంప్రదించాలన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సర్పంచు బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని బేడ బుడగజంగాల కాలనీకి చెందిన అగస్త శ్యామ, నడిపిజమ్మక్కల కుమారుల కేశఖండన కార్యక్రమం టంగుటూరు పెద్దమ్మ తల్లి దేవస్థానం సన్నిధిలో నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ముందుగా బీసీ రాజారెడ్డి టంగుటూరి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అజయ్ పైప్స్ వారి అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబింగ్ షాప్ ఆధ్వర్యంలోప్లంబర్స్‌కి అవగాహన సదస్సు అజయ్‌పైప్స్ అడ్వైజర్ శివప్ప మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్లంబర్స్ వృత్తిలో తమ యెక్క అజయ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ నీ వాడండి తద్వారా కస్టమర్స్ కీ క్వాలిటీ అలానే మీకీ మంచి పేరు వస్తుందన్నారు. అంతేకాకుండా అజయ్ పైప్స్ టాప్‌టెన్లో ఒకటిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్లంబర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసేన ఫలితంగా ఎన్డీఏ కూటమి విజయం

విశాలాంధ్ర-నంద్యాల : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి పట్టుదల ఫలితంగా ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని నంద్యాల జన సేన పార్టీ నాయకులు చందు, సుందర్, గురు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్‌కు కీలక పదవిలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, వైసీపీని ఓడించుటకు పవన్ కళ్యాణ్ త్యాగాలు చేయటానికి సిద్ధపడ్డారని, ఎన్డీఏ కూటమి ఓట్లు చీలకూడదనే పట్టుదలతో శ్రమించి ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో శ్రమించారని వారు కొనియాడారు. రాష్ట్రంలో జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ కూడా పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 2029 ఎన్నికల్లోగా పార్టీని మరింత పటిష్టత పరిచి బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పార్టీని గ్రామ స్థాయిలో పటిష్ట పరిచి బలోపేతం చేస్తామన్నారు. పార్టీ నాయకులు మురళితో పాటు జనసేన కార్యకర్తలు గోస్వాడు వెంకీ, సంజీవ రాయుడు, చిన్న, రవి, ఫరుక్, శ్రావణ్, పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల అలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర-నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాల యాలయిన తహసిల్దార్, ఎండిఓ, మున్సిపల్ కా ర్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఈ మేరకు నంద్యాల మున్సిపల్ కార్యాలయాన్ని నిన్నటి నుండి అనగా సోమవారం నుండి 12వ తేదీ బుధవారం సాయంత్రం వరకు మున్సిపల్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయిన సందర్భంగా ఈ మేరకు విద్యుత్ దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

విజయవాడ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే బీసీ

విశాలాంధ్ర-బనగానపల్లె: 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించింది తెలిసింది. ఈ సందర్భంగా విజయవాడ ఏ కన్వెన్షన్ హాల్లో శాసనసభ నేతను ఎన్నుకునేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆధ్వర్యంలో శాసనసభ్యుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని ఏకగ్రీవంగా శాసన సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బనగానపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అదేవిధంగా నంద్యాల జిల్లా నుంచి మంత్రి పదవి కొరకు ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే ఫరుక్ మధ్య పోటీ నెలకొంది. నియోజకవర్గ ప్రజలు ఎక్కడ నలుగురు ఐదుగురు ఉన్న బీసీ మంత్రి పదవి గురించి చర్చిస్తూ కనిపిస్తున్నారు. నేడు మధ్యాహ్నానికి మంత్రి పదవి గురించి స్పష్టత రానున్నది.

ప్రతిఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సేవలు అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని వైద్యాధికారిని అపర్ణ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా చిన్నారులకు సీజనల్ వ్యాధులు దగ్గు, జలుబు, జ్వరం, విరేచనాలు వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో గృహాల వద్దకు వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చికిత్సలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు రామచంద్రుడు, దస్తగిరి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చాగలమర్రి : మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి ఇమ్రాన్ సూచించారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా మంగళవారం చాగలమరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియాపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈనెల 30 తేదీ వరకు నిర్వహించే మహెూత్సవాల సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ మలేరియా అనేది చలి, వణుకు విపరీతమైన జ్వరంతో కూడుకున్న వ్యాధని, ఇది ప్లాస్మోడియం అను పరాన్న జీవి వల్ల వస్తుందన్నారు. ఈ వ్యాధి అనాఫిలస్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈవ్యాధి రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా, వర్షాకాలంలో దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. సరైన వ్యాధి నిర్ధారణ, చికిత్స లేకపోతే నెలల తరబడి బాధిస్తుందన్నారు. మలేరియాకు సంబంధించిన పలుసూచనలు, సలహాలు సిబ్బందికి ప్రజలకు సూచించారు. సిహెచ్‌ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్ సూపర్ వైజర్ రామలింగారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ : ఎప్పుడెప్పుడా అనుకుంటున్న వర్షాకాలం రానే వచ్చింది కానీ దానితో పాటు అనారోగ్యాలను కూడా తీసుకొని వస్తుంది ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలి వర్షాకాలం రాగానే రైతులు ప్రజలు వాతావరణం చల్ల పడిందని సంతోషపడతారు కానీ అదే సమయంలో ముంపు కూడా ఉందని గ్రహించాల్సి ఉంది ఎందుకంటే వర్షాలు కురవటం వల్ల మురికికుంటలలో మరియు డ్రైనేజీలలో రోడ్లమీద నీరు నిల్వ ఉండటం ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి ప్రాణాంతకమైన దోమలు పుట్టుకొస్తాయి అందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు మున్సిపాలిటీ వారిచే డ్రైనేజీలు మరియు నీటి కాలువలను నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో పరిశుభ్రతను పాటిస్తూ బ్లీచింగ్ చేయిస్తూ నీటి కుంటల వద్ద కాలువల వద్ద ఉన్న పరిసరాల్లో దోమల మందును స్ప్రే చేయిస్తూ ఉండాలి తద్వారా అనారోగ్య సమస్యలు తగ్గి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు.

మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలి

అవుకు: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వినోద్ కుమార్, యమున, నవీన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను దూరం చేయవచ్చు అని అన్నారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండడం వలన దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించటం వలన దోమలు వృద్ధి చెందకుండా తద్వారా దోమలు కుట్టకుండా నివారించుకోవచ్చు అని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి పరిసరాలలో చిత్తాచెదారాలను తొలగింప చేసి మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె సబ్బుయునుట ఆఫీసర్ రత్నాచారి, పిహెచ్ఎన్ మల్లీశ్వరి సూపర్వైజర్లు, వేణుగోపాల్ రాజు, దానమ్మ, వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించండి -మలేరియా జిల్లా అధికారి కామేశ్వరరావు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మలేరియా నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని మలేరియా జిల్లా అధికారి కామేశ్వరరావు అన్నారు. మలేరియా మహెూత్సవాల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నిషియన్లకు హాండ్స్ఆన్ శిక్షణ కార్యక్రమం జరిగింది. మలేరియా వ్యాధి నిర్ధారణ కొరకు తీసుకోవాల్సిన పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మొదటి రోజు జరిగిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు పాల్గొని పలు కీలక సూచనలను సిబ్బందికి సూచించారు. రెండు రోజుల శిక్షణను ప్రతిల్యాబ్ టెక్నీషియన్ వినియోగించుకుని మలేరియా రక్త పూతలు ఏ విధంగా సేకరించాలి, మరియు పరీక్షించాలని తెలుసుకొని మలేరియా వ్యాప్తిని అరికట్టలో తమ వంతు సహకారం అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వరప్రసాద్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి దస్తగిరి రెడ్డి, రామ విజయ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి దస్తగిరిస్వామి ఉరుసు ప్రారంభం

విశాలాంధ్ర-చాగలమర్రి : ఈనెల 12వ తేది బుధవారం శ్రీశ్రీశ్రీ కట్టమీద దస్తగిరిస్వామి ఉరుసు మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు అలంసారిగారి మౌలాలి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేది రాత్రి మౌలాలి ఇంటి నుండి గంధం మహెూత్సవం, పక్కీర్ల విన్యాసాలతో, మేళ తాళాలతో భాజాభజీంత్రీలతో పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. 13వ తేది గురువారం ఉరుసు మహెూత్సవం ఉంటుందన్నారు. ఈ ఉరుసు మహెూత్సవానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని అక్కడికి వచ్చిన వారికి రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం శెట్టివీడు గ్రామ ప్రజల సహాయ సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉరుసు మహెూత్సవం సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12వ తేది నిర్వహిస్తున్న ఒంటెద్దు బండి పోటీలకు మొదటి బహుమతి రూ.10వేలు తెలుగుదేశం పార్టీ నాల్గవ ఎంపిటి ఇన్చార్జ్ జెట్టి నాగరాజు, రెండవ బహుమతి రూ.8వేలు చిన్నరాముడు యాదవ్, మూడవ బహుమతి రూ.6వేలు ఉసేన్వలి, నాల్గవ బహుమతి రూ.4వేలు మహబూబ్ బాషా ఐదవ బహుమతి రూ.3వేలు జమాల్ బాషా, 6,7,8 బహుమతులు రూ.2500, రూ.2వేలు, రూ. 1000లు అందించబడతాయని తెలిపారు. అలాగే 13న సేద్యపు వృషభాలకు నిర్వహించే రాతి దూళం పోటీలలో ప్రథమ బహుమతి రూ.40వేలు ముల్లా షబ్బీర్ అహమ్మద్(చక్రంబీడీ అధినేత) రెండవ బహుమతి రూ.30వేలు ఎస్. రహంతుల్లా(ఎస్ఆర్పీ పూలమండి), మూడవ బహుమతి రూ. 20వేలు గిజిగారి కొలిమి షరీఫ్. నాలుగవ బహుమతి రూ. 15వేలు గాడి దాదాపీర్, ఐదవ బహుమతి రూ. 10వేలు గిజిగారి కొలిమి ఉసేన్వలి, అరవ బహుమతి రూ. 5వేలు మహబూబ్ బాషా, ఏడు, ఎనిమిది బహుమతులు రూ.3వేలు, 2వేలు అందించబడతాయన్నారు.

మారుతి నగర్‌లో నీటి సమస్య తీర్చండి

విశాలాంధ్ర-నందికొట్కూరు: ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో తాగు నీటి ఎద్దడి అధికంగా ఉందని స్థానిక మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కాలనీవాసులు ఆందోళన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కాలనీలలో ట్యాంకర్లతో నీరు అరకోర ఏర్పాటు చేస్తే కనీసం 10 బిందెలు కూడా రావడం లేదని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుతి నగర్ లోని మహిళలు నీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ డి ఈ నాబీ రసుల్ కు వినతిపత్రాన్ని అందజేశారు. డి ఈ నబి రసూల్ మాట్లాడుతూ నీటి సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నీటి సమస్య పరిష్కరించేందుకు మున్సిపాలిటీ పరంగా చర్యలు చేపడతామని మారుతి నగర్ మహిళలకు హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే బీసీకి మంత్రి పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : మండలం పరిధిలోని వెలుగుటూరులో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ధనుంజయుడు మంగళవారం గ్రామంలోని చౌడేశ్వరి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టారు. ఈసందర్భంగా ధనుంజయుడు మాట్లాడుతూ కనివిని ఎరుగని రీతిలో బీసీ జనార్ధన్ రెడ్డి అధిక మెజార్టీ ప్రజలు గెలిపించుకున్నారని ఆయన అన్నారు. అనంతరం గ్రామ నాయకునికి పూలమాల వేసి సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల శీను, లక్ష్మీనారాయణ, వెంకటేష్, పవన్తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో హెపటైటిస్ సోకే ముప్పుపై జాగ్రత్త



విశాలాంధ్ర-నందికొట్కూరు: ప్రస్తుత వర్షాకాలంలో కలుషిత నీరు, ఆహారం వంటి కారణాలతో కాలేయ వ్యాధులతో సహా జీర్ణాశయ సమస్యలు అధికమవుతాయని నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డా.రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెపటైటిస్ ఏ,ఈ లున్న కేసులు వర్షాకాలంలో విపరీతంగా నమోదు అవుతుంటాయని కాబట్టి పట్టణ ప్రజలు కాలేయ సమస్యలు రాకుండా ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిశుభ్రమైన పచ్చి ఆహారం, కూరగాయలను తినకుండా ఉండాలని, అతి ముఖ్యమైన జాగ్రత్త లు దోమ కాటుకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మరియు వీధిలో ఉన్న తినిబండారాలు హెూటల్ ఆహారాన్ని తీసుకోరాదన్నారు. అది కలుషిత నీటితో తయారు చేసే ప్రమాదముందని జాగ్రత్తలు పాటించాలన్నారు.

నామస్మరణం మోక్షదాయకం పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : కోవెలకుంట్లలో మంగళవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. నామస్మరణం బి మోక్షదాయకం పుస్తకాన్ని గుల్లగుర్తికి చెందిన బి. రామాచార్యులు రచించారు. ఆయన మాట్లాడుతూ భగవంతుని నామస్మరణ మోక్షానికి మార్గం అంటూ మానవుడు అనుక్షణం దేవుని నామస్వరం మానవుడి జీవితాన్ని గడపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవి. రామ శేషయ్య, వై.నారాయణరెడ్డి, వెంకటసుబ్బయ్య, సుబ్బరాయుడుతదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ మాతకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని కోటపాడులో నిర్వహించిన గంగమ్మ తల్లి ప్రత్యేక పూజల్లో బనగానపల్లి ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణిబీసీ ఇందిర పాల్గొన్నారు. మంగళవారం కార్యకర్త గవిని అశ్వార్థ యాదవ్ ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి మొక్కుబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నాయకులు, నేతలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రజలందరూ శాంతి సౌభాగ్యాలతో అభివృద్ధి ఉండేలా దీవించాలని గంగమ్మ తల్లిని ఆమె కోరుకున్నారు. కార్యక్రమంలో నాయకులు శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి తేజేశ్వరి అన్నారు. మంగళవారం పట్టణంలోని రెండో అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా 2, 3 ,7, 10, 11, 12,13,14, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు, చిన్నారుల తల్లి దండ్రులతో కలసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అవగాహన కల్పించారు.

1వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే పిల్లలతో బాలసభ ఏర్పాటు చేసి వారికి చదువు గురించి వారి సమస్యల గురించి పిల్లలతో మరియు తల్లులతో మాట్లాడి వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సిడిపిఓ తేజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయన్నారు. కేంద్రాల్లో చిన్నారులకు ప్రార్థనలు, భక్తి పాటలు, సాధారణ జ్ఞానం, జ్ఞాపకశక్తి మెరుగుపరచడం, అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు, అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శైలజ కుమారి, మరియమ్మ, పెద్దక్క, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి-ఏఐటీయూసీ

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగర పాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలో పనిచేయు చున్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కర్నూలు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర రావుకు ఏఐటీయూసీఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ కర్నూలు నగరపాలక సంస్థలో పని చేయుచున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఎదుర్కొంటున్న దీర్ఘకాలంగా సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్మికులు పనిముట్ల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని సకాలంలో కార్మికులకు పనిముట్లు ఇవ్వాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విధులలో పాల్గొన్న పారిశుద్ధ కార్మికులకు ఎన్నికల భత్యం ఇవ్వాలన్నారు. 2024 సమ్మె కాలపు వేతనాలు తక్షణమే కార్మికులకు ఇప్పించాలన్నారు.అవుట్ సోర్సింగ్ కార్మికులకు యూనిఫామ్ బట్టలను తక్షణం ఇప్పించాలి ఏపీజీఎల్ ఐ బాండ్లు హెల్త్ కార్డులు, 2021 సంవత్సరం నుండి రావలసిన డిఏ అరియర్స్‌లను వెంటనే ఇప్పించాలన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు తమ ఆలుబిడ్డలతో ఆనందంగా గడిపేందుకు ఆదివారం రోజున సెలవు దినంగా ఇప్పించాలని మున్సిపల్ అధికారులకు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులగం మద్దిలేటి, ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు కార్మికులు కృష్ణమూర్తి వీరదాసు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.షాబీర్ భాష, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని డి.ఆర్.ఓ.మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కి సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు కలిగిస్తున్నదని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షని రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్‌విద్యకు దూరమవుతున్నారన్నారు. ఈనెల 14 న రావాల్సిన నీట్ ఫలితాలను 10 రోజుల ముందుగానే ఈనెల 4 న హడావుడిగా విడుదల చేయడం, గుజరాత్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు పేపర్ లీకేజీకి పాల్పడ్డారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారని అన్నారు.

ఈ విద్యా సంవత్సరం ఎన్టిఏ విడుదల చేసిన పరీక్షా ఫలితాలు, పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈవినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్‌కుమార్, నగర నాయకులు అభి, కళ్యాణ్, అఖిల్, హరీష్, సాయి తదితరులు ఉన్నారు.

సీఎం ప్రమాణ స్వీకారోత్సవ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం (నేడు) ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరిపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ప్రారంభమవుతుంది.ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉదయం 11.27 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు.కర్నూలు జిల్లా కేంద్రంలోని సునయన ఆడిటోరియం,ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయాలు, పత్తికొండ, కోడుమూరు, ఆలూరు మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు, అధికారులు ఈ కార్యక్రమాన్ని వీక్షించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

నీటికుంటలో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల పరిధిలోని నేమకల్లు మజర గ్రామమైన సంగాలలో అఖిల్ (3) బాలుడు నీటికుంటలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... సంగాలకు చెందిన కురువ గాయత్రి, మహానంది దంపతులకు నాలుగో సంతానమైన అఖిల్ మంగళవారం పిల్లలతో కలిసి ఆడుకుంటూ వెళ్లి గ్రామ సమీపంలోని నీటి కుంటలో పడి మృతి చెందాడని తెలిపారు. గాయత్రి మహానంది దంపతులకు ఐదుగురు సంతానం కాగా ముగ్గురు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లలలో మూడేళ్ల బాలుడు అఖిల్ నీటి కుంటలో పడి మృతి చెందడంతో బాలుని మృతదేహంతో తల్లిదండ్రులు రోధిస్తున్న సంఘటన గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రేపటి నుండే పాఠశాలలు పున: ప్రారంభం

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఈనెల 13 న ప్రారంభిస్తున్నట్లు డీఈవో కె సామ్యూల్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత చేసుకోవాలని సంబంధించిన స్కూళ్ల హెడ్మాస్టర్లకు ప్రిన్సిపల్ లకు తెలియజేశారు.పాఠశాల పరిధిలోని ముళ్ళ పొదలు తొలగించాలని వారు సూచించారు. వంటపాత్రలు పరిశుభ్రంగా ఉంచుకోలన్నారు. ప్రతిఒక్కరూ తమ పరిధిలోని స్కూలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తోడ్పాటు ఇవ్వాలని కోరారు.

ఏపీఈఏపీ 2024 ఇంజనీరింగ్‌లో కర్నూలు శ్రీ చైతన్యదే అగ్రస్థానం

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : ఏపీఈఏపీ సెట్ 2024 ఫలితాల్లో కర్నూలు శ్రీ చైతన్య విద్యార్థులు తమ ప్రతిభతో అగ్రస్థానంలో నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో పి.ప్రనీత్‌రెడ్డి 188వ ర్యాంకుతో కర్నూలు జిల్లాలో అగ్రస్థానంకైవసం చేసుకున్నాడని శ్రీచైతన్య కళాశాలల ఎ.జి.ఎమ్. మురళీకృష్ణ తెలిపారు. అగ్రికల్చరల్, ఫార్మసీ విభాగంలో తమ విద్యార్థి పి.ఇమామాంబీ 753వ ర్యాంకు సాధించారన్నారు.అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో డీన్ సరళ, డీన్ బాలాజీ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఈ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రశంసించారు.

ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండలపరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలనిప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ మంగళవారం కోరారు. ఈసందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికి 7వతరగతి-1, 8వ తరగతి1, 9వతరగతి -1, ఖాళీ సీట్ల భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష కు అర్హులైన విద్యార్థులు ఈనెల 14 లోపు పాఠశాల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.పరీక్ష రుసుం ఓసి/బీసీ రూ.100, ఎస్సీ/ఎస్టీ రూ. 50లు ఈ నెల 15న ఉదయం 10 నుండి 12 గంటల వరకు, పరీక్ష ఆదర్శ పాఠశాల వద్ద జరుగుతుందని తెలిపారు.అనంతరం గోనెగండ్లలోని ఏపీ మోడల్ స్కూల్ నందు 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మెరిట్ కం రోస్టర్ విధానంలో ఎంపికైన విద్యార్థుల జాబితా మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల చేశారు. ఎంపికైన విద్యార్థులు గతవారం ఫోన్ కాల్స్ ద్వారా తెలపడం జరిగిందని వివరించారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ధ్రువపత్రాలతో పాఠశాల వద్ద హాజరై ప్రవేశం పొందగలరని,ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపటి నుండే పాఠశాలలు పునః ప్రారంభం

విశాలాంధ్ర-గోనెగండ్ల: పాఠశాలలు పునఃప్రారంభం గురువారం(రేపటి) నుండి అవుతాయని మండల విద్యాధికారి రామాంజనేయులు తెలిపారు. మంగళవారంమండల కేంద్రమైన గోనెగండ్లలో రామాంజనేయులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, యాజమాన్యాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలలు ఈ నెల 13న పునఃప్రారంభం కానున్నాయని తెలిపారు.అప్పటి వరకు పాఠశాల ప్రాంగణం తరగతి, గదులు, శుభ్రం చేసుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తగుచర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారని ఎంఈవో రామాంజనేయులు తెలిపారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-ఆదోని రూరల్: జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పురపాలక ఉన్నత పాఠశాలలు, పలు ప్రభుత్వ పాఠశాల్లో 5వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన వాల్మీకి విద్యార్థులకు కర్నూలు జిల్లా వాల్మీకి ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో శ్రీశ్రీ వాల్మీకి మహర్షి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఆసంఘం నాయకులు నరసయ్య, సత్యన్న, రమేష్ నాయుడు, సుధాకర్ బాబు,భీమరాజులు మంగళవారం మీడియా ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16న పట్టణ సమీపంలోని శిల్పా సౌభాగ్యనగర్‌లోని జిఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఈనెల 14 లోగా తమ పేరుతో పాటు మార్కుల జాబితా,కుల ధ్రువీకరణ పత్రం కింద తెలిపిన ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్‌బీఐ మేనేజర్‌గా జయప్రద

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లా కోర్టు ఆవరణంలోని ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రామాంజనేయులు నంద్యాల జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గొందిపర్లలో పని చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ జయప్రదను నియమిస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో కోర్టు కాంప్లెక్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్‌గా జయప్రద బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బ్యాంకు సంబంధించిన ఏమైనా సమస్య నుంచి తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. బ్యాంకులో అధికారులు ఆమెను ఆహ్వానించారు.

వాము క్వింటా గరిష్ట ధర రూ.21,691

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : కర్నూలు వ్యవసాయ మార్కెట్ కు మంగళవారం వివిధ పంటల ఉత్పత్తులు వచ్చాయి. 355 వాము దిగుబడులు రాగా క్వింటా కనిష్ఠ ధర రనూ.3,030, మధ్యధర 17,117 కాగా.. గరిష్ట ధర 21,691 పలికింది. వేరుశనగ గరిష్ట ధర 7,222, పూల విత్తనాలు గరిష్ట ధర 2,789 ఆముదం రూ.5,462ల ప్రకారం వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.

బెల్దోన సహకార పరపతి సంఘం అధ్యక్షులు రాజీనామా

విశాలాంధ్ర-చిప్పగిరి: మండల కేంద్రమైన చిప్పగిరిలోని బెల్దోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమతి సంఘం అధ్యక్షులు దేగలహాలు మల్లికార్జున తనఅధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. మంగళవారం బెల్దోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి హరికృష్ణకు బెల్దోన సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ అనివార్య కారణాలతో బెల్దోన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్ష పదవికి రాజీనామా చేశానన్నారు.ఈయనతో పాటు సొసైటీ కమిటీ మెంబర్లు రంగస్వామి, రామాంజినప్ప వారి పదవులకు రాజీనామా చేశారు. డివిజనల్ సహకార అధికారి ఆదోని వారు తమ రాజీనామాలను ఆమోదించవలసినదిగా కోరుచున్నామని వారు ఈ సందర్భంగా వివరించారు.

సబ్సిడి విత్తనాల పంపిణి

విశాలాంధ్ర-డోన్‌రూరల్: ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడి విత్తనాలు మంగళవారం అధికారులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా టీడీపీ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ భూమి కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైతులకు స్వర్ణ యుగం రానుందని తెలిపారు. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పెద్దయ్య, శేఖర్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో మాజీ సర్పంచు మృతి



విశాలాంధ్ర-గోనెగండ్ల: మాజీ సర్పంచ్ తలారి ఈశ్వరమ్మ మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందింది.ఈమె 2000-05 సంవత్సరం వరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ పనిచేశారు.ఈశ్వరమ్మ గ్రామంలో అభివృద్ధి పనులు చేశారు.గ్రామంలోమండల వైసీపీ నాయకులు మురళీనాయుడు,రమణీకుమారి, రాఘవేంద్రనాయుడు, మన్సూర్, భాస్కర్‌రెడ్డి, పద్మనాభం, టీడీపీ నాయకులు, అడ్వకేట్‌లు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, అక్బర్, హోటల్ రహుమ్ తుల్లా, రమేష్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, శేష నాయుడు, పలు రాజకీయ పార్టీలు నాయకులు కార్యకర్తలు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఏపీ ఈఏపీ సెట్‌లో సత్తాచాటిన నారాయణ



విశాలాంధ్ర-కర్నూలు సిటీ: ఏపీఈఏపీ సెట్-2024 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని ఆ కళాశాలల డీజీఎం టి.గోవర్ధన్ రెడ్డి చెప్పారు.మంగళవారం కళాశాల డీజీఎం టి.గోవర్ధన్‌రెడ్డి, డీన్లు ఆంజనేయరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డిలు ఉత్తమర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రికల్చర్ ఫార్మశి విభాగంలో టి.ఫణిధర్‌రెడ్డి 69, పి.మహమ్మద్ ఇర్ఫాన్ 82, ఎమ్.డి.సైఫ్ రోషన్ 228, సానియా అజ్రా 238, మదుహ 243, అమాన్ రయాద్ 249, కె. తన్మయి 300, డి.హరిణి 329, జి. వైష్ణవి 352, భావికారెడ్డి410, జె.మృదుల 412, జి. టీనారెడ్డి 434, ఆర్.ఆదిత్యవర్ధన్‌రెడ్డి 496వ ర్యాంకులు సాధించారు. ఇలాంటి మరెన్నో ర్యాంకులు సాధించారని తెలిపారు.ఇంజనీరింగ్ విభాగంలో ఎస్.సాకేత్ రామ్ 297, బి. వేదవ్యాస్ 524, సాకేత్ సాయి మణికంఠ 721, ఎమ్.లాస్య 748, బి.నవనీత్ 817,ఎమ్.రాజశేఖర్ 913వర్యాంకులు సాధించారన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ వేణు గోపాల్‌రెడ్డి, విజయ మోహన్, పి.సుజాత, కె.హవీల ప్రసాద్, టి.కౌసల్య, జయరామిరెడ్డి, సాంబశివారెడ్డి అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాబు ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు

విశాలాంధ్ర-సి.బెళగల్: బుధవారం విజయవాడ దగ్గరలోని గన్నవరం దగ్గర చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం సి.బెళగల్ మండల కన్వీనర్ పోలకల్ చిన్న తిమ్మప్ప ఆధ్వర్యంలో బస్సుతోపాటు దాదాపు మూడు నాలుగు వాహనాల్లో ఆయా గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో ప్రమాణస్వీకారానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్న తిమ్మప్పతోపాటు మీసేవ రామకృష్ణ, ముడుమాల బజారి, దూదువలి, పోలకల్ ఎంపిటిసి మెంబర్ బాబురావు, బెలగల్ భాష ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

పత్తికొండ నుండి తరలిన తెలుగుతమ్ముళ్లు

పత్తికొండ: ఎన్డీఏ కూటమి నేతగా ఎంపికైన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి మంగళవారం పత్తికొండ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్ లు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం పెద్దకడబూరు గ్రామం నుంచి టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 4 వాహనాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజనేయ, తలారి అంజి, ఈరన్న, మహ్మద్, హనుమన్న, పురుషోత్తం అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సహకరించిన ఓటర్లకు కృతజ్ఞతలు-డీసీసీ అధ్యక్షులు బాబురావు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓట్లు వేసిన ఓటరు మహాశయులకు అందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాబురావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడుతున్న తెలుగుదేశం ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కాబోతున్న చంద్రబాబు నాయుడుకు జిల్లా పార్టీ తరఫున అభినందనలు తెలుపుతున్నామన్నారు. తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాలను అమలు చేయాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు,జిల్లాలోని గుండ్రేవుల, వేదవతి, ఆర్‌డిఎస్, గురురాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణను రద్దు, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరగా పంపిణీ చేయాలన్నారు. సంవత్సరానికి 3 వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరగా అమలు చేయాలన్నారు. ఇక సూపర్ సిక్స్ పథకాలు, ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం డీఎస్సీపై పెడతానని ఇచ్చిన హామీ,ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని, బాబురావు చేశారు.

ఈ సమావేశంలో డీసీసీ కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, డీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగ్రహంతోనే నియంత పాలన అంతం-టీడీపీ నాయకులు తిక్కన్న

విశాలాంధ్ర-పెద్దకడబూరు: ప్రజాగ్రహంతోనే రాష్ట్రంలో నియంత పాలన అంతమై రేపటి నుండి ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ప్రారంభమవుతుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అనుచరుడు తిక్కన్న పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో రమాకాంతరెడ్డి ఆదేశాల మేరకు బొగ్గుల తిక్కన్న విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా భయం గుప్పిట్లో బ్రతికిన ప్రజలు వజ్రాయుధంలాంటి ఓటుతో ప్రతీకారంతీర్చుకున్నారన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు న్యాయం చేస్తారని ప్రజలు పూర్తిగా విశ్వసించారని తెలిపారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేశాలు రెచ్చగొట్టిన జగన్ కు, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకుండా నాటకాలు ఆడిన వైసీపీ ప్రభుత్వానికి అదే సమయంలో ల్యాండ్ సాండ్ లిక్కర్ మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దోచుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులను ప్రతిపక్షాలను, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలను అణచివేయాలని చూస్తే ఫలితాలు ఈ విధంగా ఉంటాయని హెచ్చరించారు.

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో సామాజిక న్యాయంతో పాటు సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు సారథ్యంలో జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్యాంకు మేనేజర్ మార్పుతోనైనా ఖాతాదారులు సమస్యలు తీరేనా..!

విశాలాంధ్ర-చిప్పగిరి: కెనరా బ్యాంకు మేనేజర్ మార్పుతోనైనా బ్యాంకు ఖాతాదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఖాతాదారులు వాపోతున్నారు. మండల కేంద్రమైన చిప్పగిరిలో ఒకే ఒక్క కెనరా బ్యాంక్ బ్రాంచ్ మాత్రమే ఉండడంతో బ్యాంకు ఖాతాదారులు, పొదుపు సంఘాల మహిళలు సమశ్యలతో సతమతమవుతూ చేసేది ఏమి లేక తప్పని పరిస్థితుల్లో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బ్యాంకు ఖాతాదారులు మాత్రం వరసలో నిరీక్షిస్తూ పనులు ముగించుకొని పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఒక్క కెనరా బ్యాంక్ బ్రాంచ్ కు మండల కేంద్రమైన చిప్పగిరితో పాటు మండల పరిధిలోని నంచర్ల, దౌల్తాపురం,, ఖాజీపురము, గుమ్మనూరు, గుమ్మనూరు కొట్టాల, దేగల హాలు, ఏరూరూ, కుందన గుర్తి ,బెల్దోన గ్రామాల ప్రజలు చిప్పగిరి కెనరా బ్యాంకుకు మాత్రమే రావాల్సి ఉంటుంది. మండలంలోని 16 గ్రామాలలో 9 గ్రామాల ప్రజలు చిప్పగిరి బ్యాంకుకు రావాల్సిందే. కెనరా బ్యాంకు నందు బ్యాంకు ఖాతాదారుల సౌకర్యార్థం డబ్బులు జమ చేయడానికి, డబ్బులు తీసుకోవడానికి ఒకే కౌంటర్ చేయడం వల్ల ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందని, ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలోనే వృద్ధాప్య, వితంతు పింఛన్లు లను పింఛన్ల లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడంతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వృద్ధులకు బ్యాంకు కూర్చోవడానికి, నిల్చుండడానికి ఎలాంటి సౌకర్యాలు లేక వృద్ధులు వరుసలో నిలబడలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖాతాదారులు వాపోతున్నారు. బ్యాంకు అధికారులకు ఖాతాదారులను దృష్టిలో ఉంచుకొని డబ్బులు జమచేయడానికి, డబ్బులు తీసుకోవడానికి వేరువేరు కౌంటర్లను ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని ఇప్పటికైనా బ్యాంకు మేనేజర్ మార్పుతోనైనా సమస్యలు తీరునా అని ఖాతాదారులు ఎదురుచూస్తున్నారు. కనుక బ్యాంకు ఖాతాదారులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు అధికారులు ఖాతాదారుల సౌకర్యం రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఖాతాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కలుషిత నీరు ఆరోగ్యానికి హానికరం

విశాలాంధ్ర-కల్లూరు: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఉలిందకొండ పీహెచ్‌సీ డా.రఘు ప్రజలకు సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని పీహెచ్‌సీలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో మంచినీరు కలుషితమవుతుందని వాటిని అలాగే సేవిస్తే రోగాల బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని కావున నీటిని కాచి వడపోసి తాగాలని సూచించారు. గజ్జి,తామర అంటువ్యాధులు వ్యాప్తి చెందుతాయని తప్పనిసరిగా అలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు సంబంధిత వైద్యులను సంప్రదించి చికిత్సలు పొందాలని లేకపోతే వాటి వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు అందుబాటులోకి వచ్చాయని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీహెచ్ సీ పరిధిలోని గర్భవతులను గుర్తించి వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి ప్రసవాలు పీహెచ్‌సీలోనే జరిగేలాగా చూస్తున్నామన్నారు. హైరిస్క్ కేసులు జిజిహెచ్ కర్నూలుకు రెఫర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినెల 4 క్యాంపులు నిర్వహిస్తున్నామని వాటితో పాటు పిహెచ్‌సిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామాల్లో జరుగుతున్న సేవలపై కొత్తగా వస్తున్న కేసుల వివరాలపై ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేసుకుని ఉన్నతాధికారులకు పంపి వాటిని పరిష్కార దిశకు కృషి చేస్తున్నామన్నారు.

అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తుగ్గలి: ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమై నందున అంటూ వ్యాధులు ప్రజలకు సోకకుండా నివారణపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. మండల కేంద్రమైన తుగ్గలిలో మంగళవారం వైద్య ఆరో గ్యశాఖ అధికారులు మలేరియా వ్యతిరేక మాసోత్సవంపై డా.ప్రవీణ్ కుమార్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో ఆశా డే సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమా వేశంలో వైద్య అధికారి డా. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 1 నుండి 30 తేదీ వరకు అన్ని గ్రామాల్లో మలేరియా వ్యతిరేక మాసోత్స వం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సచివాలయ ఆరోగ్య మిత్రలు కూడా వర్షాకాలంలో ఎదురయ్యే దోమల గురించి, గ్రామ పరిశుభ్రత గురించి గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ ఆరోగ్య మిత్రలకు తెలిపారు.ఈకార్యక్రమంలో డెంటల్ డాక్టర్ కుల శేఖర్, సిహెచ్ఓ అన్న పూర్ణ, పిహెచ్ఎన్ సరస్వతమ్మ, సూపర్వైజర్లు వెంకట రమణయ్య, నాగమ్మ, ఫార్మసిస్టు రమేష్, ల్యాబ్ టెక్నీషియం మౌలాలి, స్టాఫ్‌నర్స్‌లు మహే శ్వరి, రామ్ లక్ష్మి,రాజేశ్వరి, హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

విశాలాంధ్ర-కల్లూరు: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కర్నూలు డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ నాగరాజ్‌లు తెలుగుదేశం పార్టీ పెద్దలను కోరారు. ఈ మేరకు మంగళవారం బిర్లాగేట్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో 30 ఏళ్లుగా టీడీపీ గెలవలేదు. టీడీపీ నుంచి దస్తగిరి అత్యధిక మెజార్టీతో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా అతి సామాన్యుడు, నాడు తల్లి సర్పంచ్ గా,నేడు కొడుకు కోడుమూరు ఎమ్మెల్యేగా ప్రజలలో నిత్యం ఉంటున్న బొగ్గుల దస్తగిరి కి మంత్రివర్గంలో స్థానం కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధినాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి మీడియా ద్వారా విన్నవం చేశారు. సామాన్యులకు,బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే బొగ్గుల దస్తగిరి కి మంత్రిగా అవ్వడం చాలా అవసరం అదేవిధంగా కోడుమూరు నియోజకవర్గం గాని, కర్నూలు జిల్లా చాలా అభివృద్ధి చెందుతుంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అందరిని ఆదరించే బొగ్గుల దస్తగిరి కి క్యాబినెట్లో హోదా కల్పిస్తే ఎనలేని అభివృద్ధి చేయగలరన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు, నాగన్న,వెంకటేష్, మధు, అశోక్,అర్జున్, కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.